మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :286 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 17-03-2025 పేజీలు :8 వెల : 3 రూ



# దొంగలు, దోపిడీదారులను బట్టలిప్పి నిలబెడతా

- జీతం తీసుకుంటూ ఫామ్ హౌజ్ లో పడుకుంటావా
- కేసీఆర్ పాపాల చిట్టా మొత్తం విప్పుతా
- స్టేషన్ ఘనపూర్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్,16మార్చి,(క్రాంతిజ్యోతి:కేసీఆర్ కుటుంబం రూ.లక్ష కోట్లు ఎలా సంపాదించిందో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆ సంపాదన సీక్రెట్ ఏంటో ప్రజలకూ చెప్పాలని డిమాండ్ చేశారు.కనీసం నెలకు రూ.లక్ష సంపాదించే నైపుణ్యమైనా యువతకు చెప్పాలని అన్నారు.తెలంగాణకే ఆదర్శంగా స్టేషన్ ఘన్‌పూర్‌ను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.రూ.800 కోట్లతో స్టేషన్ ఘన్‌పూర్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నట్లు సీఎం తెలిపారు. ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రాంతం వరంగల్ అని,వరంగల్‌కు ఎయిర్‌పోర్టును కూడా సాధించుకున్నామని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం శివునిపల్లెలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఆర్టీసీకి రూ.5,500 కోట్లు చెల్లించామని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.50 లక్షల పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని,అలాగే రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు.రూ.20,617 కోట్లతో రైతుల రుణాలు మాఫీ చేశామని చెప్పారు.తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారని,ఆయన చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే ఉన్నామని అన్నారు.

2లో

## ఓరుగల్లు వాసులకు వరాల జల్లు..

## సీఎం రేవంత్ కీలక ప్రకటన



జనగామ జిల్లా, స్టేషన్ ఘనపూర్‌లో పర్యటించిన సీఎం రేవంత్.. 800కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఘన్‌పూర్‌లో 100 పడకల ఆస్పత్రి, డిగ్రీ కాలేజీతో పాటు, దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2 పనులకు నిధులు విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఎయిర్‌పోర్ట్‌ను తానే సాధించానంటున్నారు సీఎం రేవంత్.హైదరాబాద్‌కు పోటీగా వరంగల్‌ను తయారుచేయాలనేదే ప్రభుత్వం లక్ష్యం. ఓరుగల్లులో ఏమేం పనులు చేయబోతున్నారు. ఎంత ఖర్చవుతుందనేది వివరించారు. రేవంత్ పిలుపుమేరకు నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌లోకి వెళ్లానంటున్నారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. 800కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందంటే అదే కారణమంటున్నారు. రేపో, ఎల్లుండో జరిగే ఎన్నికలు వస్తాయని కాదు.. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంతో పాటు వరంగల్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే ఈ పనులకు శ్రీకారం చుట్టామంటున్నారు సీఎం రేవంత్.

## అర్ధరాత్రి బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి దొంగ!



దొంగలు ఇళ్లల్లోకి చొరబడడం, దోచుకోవడం సర్వత్రా మామూలు విషయమే.. కానీ, అదే దొంగలు ఓ పేరున్న ప్రజాప్రతినిధి ఇంట్లో చొరబడితే..? కట్టుదిట్టమైన భద్రత మధ్య, అడుగడుగునా సెక్యూరిటీ బలగాల మధ్య ఉండే బడా నేతల ఇళ్లకే దొంగల బెడద అంటే ఇక సామాన్య జనం పరిస్థితి చెప్పేది ఏముంది? ఇంతకీ అసలేం జరిగింది? ఆ ప్రజాప్రతినిధి ఎవరా అని ఆశ్చర్యపోతున్నారా? బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లో తాజాగా దొంగలు హల్?చల్ చేశారు. హైదరాబాద్ నగరం జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉండే ఎంపీ డీకే అరుణ ఇంట్లో దొంగలు చొరబడడం ఇప్పుడు రాష్ట్రమంతా చర్చనీయాంశమైంది.నిన్న అర్ధరాత్రి బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి ఓ దుండగుడు చొరబడినట్లుగా సమాచారం. ఆ దొంగ దాదాపు గంటన్నర పాటు డీకే అరుణ ఇంటి కిచెన్‌లోనే ఉన్నట్లు తెలిసింది. అంతటితో ఊరుకోకుండా కిచెన్‌లో ఉన్న సీసీ కెమెరాని కూడా ఆ దొంగ కట్ చేశాడట. ఆ దుండగుడు డీకే అరుణ ఇంట్లో దాదాపు రెండు గంటల పాటు గడిపినట్లు తెలుస్తోంది. బడా నేత ఇంటికే వచ్చి ఇలా ప్రవర్తించడం వల్ల రేపు ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని ఆ దొంగ కనీసం ఊహించి కూడా ఉండడా అంటున్నారు పలువురు.

2లో

## ఏఆర్ రెహ్మాన్‌కు అస్వస్థత..

ప్రముఖ సంగీత దర్శకుడు ఎ.ఆర్. రెహమాన్ అస్వస్థతకు గురయ్యారు. రెహమాన్ భారతదేశపు గొప్ప సంగీత స్వరకర్తలలో ఒకరు. అకస్మాత్తుగా ఛాతీ నొప్పి రావడంతో ఆయనను చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించినట్లు వార్తలు వచ్చాయి. అత్యవసర విభాగంలో చేరిన ఎ.ఆర్. రెహమాన్ యాంజియోగ్రఫీ చికిత్స పొందుతున్నారని, వైద్యుల బృందం ఆయనను నిశితంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం.కొన్ని రోజుల క్రితం లండన్ వెళ్లిన రెహమాన్ ఇటీవలే చెన్నైకి తిరిగి వచ్చాడు. ఈ పరిస్థితిలో, అతనికి అకస్మాత్తుగా ఛాతీ నొప్పి రావడంతో వెంటనే అపోలో ఆసుపత్రిలో చేర్పించారు కుటుంబసభ్యులు. లండన్‌లోని ఒక సంగీత కళాశాల కార్యక్రమంతో కలిసి ఎ.ఆర్. రెహమాన్ ఒక కచేరీని నిర్వహించారు. ఇందులో అతను ఇతరుల సంగీత అభిరుచులు, ప్రతిభను ప్రశంసిస్తూ పోస్ట్ చేశారు. ఎ.ఆర్. రెహమాన్ కు ఛాతీ నొప్పి వచ్చిందని

2లో



## రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలకు నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై కేటీఆర్ స్పందించారు. ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపణలు చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్ సర్కారు ఏడో గ్యారెంటీకి కూడా ఏడాదిన్నరలోనే ఘోరీకట్టిందని కేటీఆర్ విమర్శించారు. ఉస్మానియా

2లో

## దాయాదుల పోరుపై ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు.

క్రికెట్ మైదానంలో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ అంటే చాలు.. ప్రపంచం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తుంటుంది. దాయాది జట్ల మధ్య పోరు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే జరుగుతుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తత కారణంగా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ జరగదు. అయితే, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాడ్‌కాస్ట్‌లో భారత్-పాకిస్తాన్ పోటీ గురించి ఒక ప్రకటన చేశారు. రెండు జట్లలో ఏది మెరుగ్గా ఉందని అడిగినప్పుడు, ఏ జట్టు మెరుగ్గా ఉందో ఫలితాలే చెబుతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో ఇరు దేశాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌ను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ పాకిస్థాన్‌ను లక్ష్యంగా చేసుకుని, టీమిండియాను మెరుగ్గా ఉందంటూ

2లో



# దొంగలు,దోపిడీదారులను బట్టలిప్పి నిలబెడతా








తెలంగాణ అప్పులు గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాలి.తెలంగాణను కేసీఆర్ అప్పులపాలు చేశారు.కేసీఆర్ రూ.8.29 లక్షల కోట్ల అప్పులు పెట్టి పోయారు.రాష్ట్రానికి ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం.కేసీఆర్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొడితే.. రూ.7,200 కోట్లు మేం చెల్లించాం.గ్రూప్ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇస్తున్నాం.అన్ని వర్గాల ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నాం.కేసీఆర్ రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం నిర్మించారు.నిర్మించిన మూడేళ్లకే అది కూలిపోయింది.బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరమని ప్రజలే అంటున్నారు.తెలంగాణలో ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలో కట్టినవే.ఏటా తెలంగాణలో 1.56 కోట్ల టన్నుల ధాన్యం పండింది.తెలంగాణలో ప్రాజెక్టులపై చర్చకు కేసీఆర్ సిద్ధమా?. ఏ టైమ్ అయినా.. ఏ ప్రాజెక్టుపై అయినా చర్చకు నేను సిద్ధం.కేసీఆర్, హరీశ్ రావు ఇద్దరూ రండి తేల్చుకుందాం. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారు.ఆయన తన అనుభవం తెలంగాణ ప్రజలకు ఎందుకు ఉపయోగించరు?. రాష్ట్రాభివృద్ధి కేసీఆర్‌కు పట్టదా?. తీసుకుంటున్న జీతానికైనా ఆయన న్యాయం చేయాలి.కల్వకుంట్ల కుటుంబం రూ.లక్ష కోట్లు ఎలా సంపాదించింది?. ఆ సంపాదన సీక్రెట్ ఏంటో ప్రజలకూ చెప్పండి.కనీసం నెలకు రూ.లక్ష సంపాదించే నైపుణ్యం యువతకు చెప్పండి. తెలంగాణను పాపాలపుట్ట మాదిరి అప్పులపాలు చేశారు.దొంగలు,దోపిడీదారులను బట్టలిప్పి బజారులో నిలబెడతా.కేసీఆర్ పాపాల చిట్టా మొత్తం విప్పుతా.కేసీఆర్‌ను జాతిపిత అని హరీష్‌రావు అంటున్నారు.ఆ జాతిపితకు.. కేసీఆర్‌కు పోలిక ఉందా?.అసలైన జాతిపితకు మందు వాసన తెలుసా?.అసలైన జాతిపిత దళిత వాడల్లో జీవితం గడిపితే..మరి ఈ జాతిపిత ఎక్కడున్నారు?.తెలంగాణ జాతిపిత అంటే కొండా లక్ష్మణ్ బాపూజీ..తెలంగాణ జాతిపిత అంటే ప్రొ. జయశంకర్ అని అన్నారు.



# అర్ధరాత్రి బీజేపీ ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి దొంగ!

ఈ విషయంపై డీకే అరుణ వాచ్ మెన్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ముసుగు, గ్లౌజులు ధరించి ఆ దొంగ ఇంట్లోకి చొరబడి కిచెన్, హాలు సీసీ కెమెరాలు ఆఫ్ చేసినట్లు వాచ్ మెన్ ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే.. దుండగుడు వచ్చిన సమయంలో డీకే అరుణ ఇంట్లో లేరట. ఇప్పటివరకు ఆ దుండగుడి గురించి సమాచారం లభించలేదు. జూబ్లీహిల్స్ పీఎస్‌గా ఈ ఘటనపై కేసు నమోదైంది. ఇదిలా ఉండగా.. ఈ ఘటనపై ఎంపీ డీకే అరుణ స్పందిస్తూ.. ఇందులో కచ్చితంగా కుట్రకోణం దాగి ఉందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు తనకు భద్రత పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

# రేవంత్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్

యూనివర్సిటీ క్యాంపస్‌లో విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని కేటీఆర్ మండిపడ్డారు. ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్య పాలన అందిస్తానన్న ముఖ్యమంత్రి, నిరసనలపై ఉక్కుపాదం మోపడం అత్యంత దుర్మార్గమైన చర్య అని చెప్పారు. ప్రజాపాలనలో నిరసన తెలిపే హక్కును కాపాడతామని అభయహస్తం మేనిఫెస్టోలోని మొదటి పేజీ, మొదటి లైన్‌లోనే ఇచ్చిన హామీ ఏమైందో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని కేటీఆర్ నిలదీశారు. ఉస్మానియా వర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదని అల్టిమేటం జారీచేయడం ఇందిరమ్మ రాజ్యంలోని ఎమర్జెన్సీ రోజులను గుర్తుచేస్తోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. విద్యార్థులు తినే భోజనంలో ఇటీవల పురుగులే కాకుండా ఏకంగా బ్లేడ్లు కూడా దర్శనమిచ్చిన ఇటీవలి సంఘటన సర్కారు నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచిందని కేటీఆర్ ఆరోపించారు. అలాంటి దారుణాలు పునరావృతం కాకుండా చూడాల్సింది పోయి విద్యార్థులను అణచివేయాలని చూడటం అన్యాయమని అన్నారు. నిర్బంధ పాలనతో విశ్వవిద్యాలయం విద్యార్థుల గొంతునొక్కే ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లో సహించే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులపట్ల కాంగ్రెస్ సర్కారు అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని ఇప్పటికైనా మార్చుకోకపోతే నియంత పాలనకు గుణపాఠం తప్పదని కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు.

## ఏఆర్ రెహ్మాన్‌కు అస్వస్థత..

వార్తలు రావడంతో సంగీత అభిమానులు షాక్‌కు గురయ్యారు. ఆస్కార్ విన్నర్ త్వరగా కోలుకుని ఇంటికి తిరిగి రావాలని ప్రార్థిస్తున్నారు. ఎ.ఆర్. రెహమాన్‌కు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది అభిమానులు ఉన్నారు. ఆయన తమిళంలోనే కాదు, అనేక భాషల్లో పనిచేశారు. హిందీలో కూడా తన సంగీతంతో చాలా మందిని ఆకర్షించారు. అతను ఏదైనా చిన్న వాణిజ్య ప్రకటనకు సంగీతం సమకూర్చినా, అభిమానులు ఊపిరి బిగబట్టుకుని చూస్తారు. ఈ పరిస్థితిలో, ఆయనకు అకస్మాత్తుగా ఛాతీ నొప్పి వచ్చి ఆసుపత్రిలో చేరారనే వార్త అభిమానులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఫలితంగా, ఎ.ఆర్. రెహమాన్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకోవడానికి అందరూ సోషల్ మీడియాలో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. కెరీర్ ప్రకారం %ూ.=%. రెహమాన్ సంతోషంగా ఉన్నారు. కానీ అతని వ్యక్తిగత జీవితంలో సమస్య తలెత్తింది. 29 సంవత్సరాల వివాహ జీవితం తర్వాత, రెహమాన్ అతని భార్య సైరా బాను 2024లో విడిపోయారు. స్వయంగా, తాను, రెహమాన్ విడిపోయామని సైరా బాను న్యాయవాది వందనా షా ద్వారా ప్రకటించారు. అయితే ఎ.ఆర్. రెహమాన్ జీవితంలో విడాకులకు చోటు లేదని అందరూ అనుకున్నారు. భార్యాభర్తలిద్దరూ ఎంతగా అన్యోన్యంగా ఉండేవారు.

## దాయాదుల పోరుపై ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు.

చెప్పుకొచ్చారు. లెక్స్ ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్‌లో భారత్–పాకిస్తాన్ క్రికెట్ పోటీపై ప్రధాని మోదీ మాట్లాడుతూ, 'క్రీడలు మొత్తం ప్రపంచాన్ని ఉత్తేజపరిచే శక్తిని కలిగి ఉన్నాయి. క్రీడా స్ఫూర్తి కారణంగా వివిధ దేశాల ప్రజలు ఒకచోట చేరుతారు. కాబట్టి క్రీడలను తక్కువ చూపు చూడాలని నేను ఎప్పుడూ కోరుకోను. మానవ పరిణామంలో క్రీడలు కీలక పాత్ర పోషించాయని నేను నమ్ముతున్నాను. క్రీడలు కేవలం ఆటలు మాత్రమే కాదు, అవి ప్రజలను లోతైన స్థాయిలో కలుపుతాయి' అంటూ చెప్పుకొచ్చారు.

## ఘనంగా కిలేందర్ ముదిరాజ్, బింగి ఐలయ్య లా పుట్టినరోజు వేడుకలు

బీబీనగర్ మార్చి 16 (నమస్తే హైదరాబాద్) యాదాద్రి జిల్లా, బిబినగర్ మండల్, మక్త అనంతరంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ధర్న బోయిన కేలందర్ ముదిరాజ్ (కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి), బింగి ఐలయ్య యాదవ్ (మాజీ వార్డ్ మెంబర్) లా పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలు కేక్ కట్ కట్ చేయించి, శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్త అనంతరం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ధర్నా బోయిన మహిపాల్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గ్యార వెంకటేశం, ప్రధాన కార్యదర్శి బండమీది వెంకటేష్ గౌడ్, శ్రీరామ్ శ్రీనివాస్ ముదిరాజ్, ధర్మబోయిన కిరణ్ ముదిరాజ్, ఎలిమినేటి బసవరెడ్డి, దండే బోయిన ఉపేందర్ యాదవ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు గత రెండు ఎన్నికల్లో బుద్ధి చెప్పినా ఆ నాయకుల వైఖరిలో ఎలాంటి మార్పు రావడం లేదని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దహనం చేశారు. చందానగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి దళిత నేతను ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేసిన వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి,మిరియాల ప్రీతం,కటికె రాజు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సౌందర్య రాజన్,డిసిసి నాయకులు విజయభాస్కర్ రెడ్డి,సురేష్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,జహంగీర్, సుధాకర్, సంగారెడ్డి, కృష్ణ యాదవ్,ప్రేమ,ఓబీసీ నాయకులు కిషన్,జవీద్,భరత్,దుర్గేష్,సోషల్ మీడియా కన్వీనర్లు శ్రీహరి గౌడ్,కవిరాజ్,చందానగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు, నర్సింగ్ రావు,సాయి కిషోర్,మైనారిటీ నాయకులు ఆయాజ్ ఖాన్, జవీద్, దస్తగిరి, ఇంతియాజ్, ఎాంస్ట్ నారాయణ,హనీఫ్,మౌలానా,సదీక్,కృష్ణ,మహిళలు తన్వీర్, ప్రియదర్శిని, పర్వీన్,జయ,దుర్గ,శాంత,అజ్మిత తదితరులు పాల్గొన్నారు.

## దళితుల పక్షపాతి అయిన జగదీశ్వర్ రెడ్డి అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలి

# దళిత సంఘాల నాయకులు



నాగారం, నమస్తే హైదరాబాద్ :(మార్చి 16) దళితుల పక్షపాతి అయిన మాజీ మంత్రి సూర్యపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి అక్రమ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని నాగారం దళిత సంఘాల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, నాగారం గ్రామ ప్రజలు రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాగారం గ్రామంలో దళిత సంఘాల నాయకులు దళిత ప్రజాప్రతినిధులు గ్రామం లోని దళిత ప్రజలు, రైతులు సమావేశమై అనంతరం ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి దళితుల పక్షపాతి అని ఏ చిన్న ఆపద వచ్చినా అన్న అంటే నేనున్నానని నిలబడే వ్యక్తి అని,నాలుగు రోజుల క్రితమే ఒక దళిత వ్యక్తి పురుగుల మందు తాగి హాస్పిటల్ లో ఉంటే తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి అతనిని పరామర్శించి నేనున్నానని ధైర్యం చెప్పిన గొప్ప వ్యక్తి అని, నాగారం గ్రామంలో అంటరానితనాన్ని తుడిసి వేసిన మొదటి వ్యక్తి జగదీశ్వర్ రెడ్డి అని అన్నారు. నాగారం గ్రామంలో ఒక దళిత మహిళను ఎంపీపీగా చేసి దళితుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని, ఎక్కడ కూడా దళితులను అవమానపరిచి మాట్లాడిన దాఖలాలు చరిత్రలో కూడా లేవని,వారు ఉద్యమ కాలంలో అలాగే మాజీ మంత్రిగా, మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి దళితుల అభిమానాన్ని పొందిన ఏకైక వ్యక్తి జగదీశ్వర్ రెడ్డి అని అన్నారు. నాగారం గ్రామంలో మాలో ఒకడిగా ఉంటూ కులాలు మతాలకతీతంగా అమితమైన ప్రేమ చూపిస్తూ, దళితుల కోసం ప్రజల సమస్యలను శాసన సభలో ప్రజల పక్షాన వివరించి ప్రజల కోసం తన గొంతును వినిపిస్తే దళితుల విషయంలో స్పీకర్ ను అవమానపరిచినట్లు వక్రీకరించి అసెంబ్లీ సెషన్స్ నుండి సస్పెన్షన్ చేయడమనేది కాంగ్రెస్ పార్టీది దుర్మార్గమైనటువంటి చర్యగా మేము భావిస్తున్నామని దీనిని దళిత సంఘాల నాయకులు దళిత మాజీ ప్రజా ప్రతినిధులుగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రికి ఏ మాత్రం దళితుల పట్ల రైతుల పట్ల ప్రేమాభిమానాలు ఉన్నాగాని తక్షణమే జగదీశ్వర్ రెడ్డి మీద ఉన్న సస్పెన్షన్ను ఎత్తివేసి అసెంబ్లీలో దళితుల పక్షాన ప్రజల పక్షాన తన గొంతు వినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాగారం మాజీ ఎంపీపీ కూరం మణి వెంకన్న మండల నాయకులు చిప్పలపల్లి సోమయ్య చిప్పలపల్లి రాములు చిప్పలపల్లి చిరంజీవి చిప్పలపల్లి మల్లేష్ దేవరకొండ మురళి పాల్వాయి మల్లయ్య,చిప్పలపల్లి ఎల్లయ్య,మల్లెపాక సోమయ్య బాలస్వామి,చిప్పలపల్లి బాబు పరుశరాములు నారాయణ శ్రీను నాగరాజు పందు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పైనుండి కిందపడి గూడ ఉప్పలయ్య మృతి :



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం చిన్నమడూర్ గ్రామానికి చెందిన గూడ ఉప్పలయ్య రోజువారి వృత్తిలో భాగంగా ఆదివారం రోజున ఉదయం సుమారు 11 గంటలకు తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. జనగామ జిల్లా ప్రభుత్వం హాస్పిటల్ లో గూడ ఉప్పలయ్య భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య జిల్లా కమిటీ సభ్యులు పరిధిల భాస్కర్.మండల అధ్యక్షులు ఉప్పునుంతల అయోధ్య. టి సి ఎస్ అధ్యక్షులు ముసిగంపల నరేష్. వంగ దశరథ. వంగ వెంకన్న. ముసిగంపల ఐలయ్య. గూడ నరసయ్య. కనకటి యాదగిరి. దూసరి సిద్దిరాజ.

వారి కుటుంబానికి పగాడ సానుభూతి తెలిపారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య మాట్లాడుతూ. గూడ ఉప్పలయ్యకు భార్య ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా నెలరోజుల లోపే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం అందించి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నాము.తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దళిత నాయకుల పట్ల, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా, అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని పేర్కొంటూ మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ చౌరస్తా లో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ%ౌ% బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా,అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారన్నారు. అందుకనే ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జాకీర్ హుస్సేన్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, మహిళా నాయకురాలు, రాణి,ఉమ, కృష్ణ, మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ నాయక్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు రాజు గౌడ్,శివ విజయ్, గోల్కొండ రాజు,పాండు, వంశి, అవినాష్, తౌసిప్ తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన భరతనాట్య, కూచిపూడి నృత్య ప్రదర్శనలు..

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం భరతనాట్యం, కూచిపూడి మరియు సంగీత కచేరి ఎంతగానో అలరించాయి. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి వర్ష రాజ్ కుమార్ తన ప్రదర్శనలో అర్ధనారీశ్వరం స్తోత్రం, కంజదళయాదాక్షి, అన్నయ్య కీర్తన, మీరా భజన, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. స్నేహ రాంచందర్ శిష్య బృందం సంగీత కచేరి లో ఏకదంతం వినాయక, నమో శారదా, రామ రామ, శంకర పూజితేయ్, ఎందుకయ్యా సాంబశివ, అంబుజవాసిని , జయ జయ పర్య భారతి పాటలను దివ్య, అనన్య, లహరి, హితేష్ మొదలైనవారు ఆలపించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో గజాననయుతం, తుంబుర మీటేదేవ, జతిస్వరం, రామదాసు కీర్తన, జనుత శబ్దం, ఆధ్యాత్మరామాయణ కీర్తన అంశాలను తాన్యా శ్యామా, ఆధ్య, నేహా, నైతిక, సాయి శ్రీక్షిత, అవంతిక , కీర్తిక, అద్వికా కృషిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు పద్మ కళ్యాణ్ ,నిరంజన్ కళాకారులను అభినందించారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నమస్తే హైదరాబాద్ :పాలకుర్తి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాలకుర్తి,కొడకండ్ల,దేవరుప్పుల మండలాలకు చెందిన 76 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 26,80,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని,అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు.ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని,అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు కోరారు. ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో. స్థానిక ప్రజాప్రతినిధులు,బ్లాక్ ,వివిధ మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు,యువజన నాయకులు,మహిళ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ): దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు కామిని నరసింహ వారి చెల్లి వివాహం భార్గవి గార్డెన్ లో అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. ఈ వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )దేవరుప్పుల మండలం బోడ బండ తండాకు చెందిన ధరావత్ మంగమ్మ-రమేష్ దంపతుల కుమారుడు శ్రీధర్-పూజిత వివాహానికి హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించిన పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య వ ం ల్లే ష్ , తో ట ర్ వా రి రమేష్,రాయుడు,శీను,కిషన్,లింగ్య,దేవి సింగ్,గొడిశాల శ్రీనివాస్,కిష్టయ్య,యాకన్న,హరిలాల్,దాను,సజ్జన్,తదితరులున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన పులిగిల్ల సోమ నర్సయ్య-మంగమ్మ దంపతుల కుమారుడు సంపత్-రాధిక వివాహం మండలకేంద్రంలోని తిరుమల గార్డెన్ లో అంగరంగ వైభవంగా వివాహం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించిన పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంచందర్,యాకన్న,ఎల్లయ్య,కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## సురుగురు మహేష్ కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు సభ్యుడు సురుగూరు మహేష్ పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ కు శాలువా కప్పి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు



నమస్తే హైదరాబాద్ : జ్యోతి:సీఎం రేవంత్ రెడ్డికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఘన స్వాగతం పలికారు.ఆదివారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించి ఘన స్వాగతం పలికారు.

## బిఆర్ఎస్ నేతలకు రాజ్యాంగం అంటే విలువ లేదు, గవర్నర్ అంటే గౌరవం లేదు

### ప్రజలు పక్కనబెట్టిన పద్ధతుల్లో మార్పు రాకుంటే ఎలా
### దొరహంకారాల పోకడలకు నిదర్శనం జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు
### వ్యతిరేకించాల్సిన కేటీఆర్,హరీష్ సమర్థించడంలో అర్థం ఏంటి
### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేసిన ఎమ్మెల్యే నాయిని
### కేటిఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి, నిరసన తెలిపిన కాంగ్రెస్ నేతలు



నమస్తే హైదరాబాద్ : బిఆర్ఎస్ నేతలకు రాజ్యాంగం అంటే విలువ లేదు,గవర్నర్ అంటే కూడా గౌరవం లేదని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే,హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి కేటిఆర్, జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను సమర్థిస్తున్న కేటిఆర్,హరీష్ రావులు దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు.బిఆర్ఎస్ పార్టీకి కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్,కేటిఆర్, హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాలు ఏరుకునే చందంగా రాజకీయం చేస్తున్నారని అన్నారు.మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారు,ఉద్యమకారులను,వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని,మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధన మీరు సమర్థిస్తారా అని ప్రశ్నించారు.కేసిఆర్,కేటిఆర్ లకు మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల, బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు.జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తే కేటిఆర్,హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కాలం నుండి దళితులంటే బిఆర్ఎస్ పార్టీకి చిన్నచూపే

### ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కూడెల్లి ప్రవీణ్



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమ కాలం నుండి దళితులంటే బిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు చిన్నచూపేనని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ కూడెల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ కూడెల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తానని చెప్పిన కేసీఆర్,దళితుడిని ముఖ్యమంత్రి చేయకుండా వారినే ముందు మోసం చేశారని,నాటి స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్యను డిప్యూటీ సీఎంగా చేసి,కొద్ది రోజుల్లోనే ఆయన మీద ఏదో ఆరోపణలు వచ్చాయని తొలగించారని ఆరోపించారు.ఇంతవరకు ఆ ఆరోపణల గురించి దళితులకు సమాధానమే చెప్పలేదని,ప్రభుత్వానికి నాయకుడు ముఖ్యమంత్రి అయితే,సభకు అధిపతి స్పీకర్ అవుతారని, అటువంటి స్పీకర్ ను ఏకవచనంతో సంబోధించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేస్తే బిఆర్ఎస్ గగ్గోలు పెడుతుంది,ఆందోళనలు నిరసనలు చేస్తుంది,ఇది విడ్డూరంగా ఉందన్నారు. స్పీకర్ పట్ల అమర్యాదగా,అగౌరవంగా మాట్లాడిన జగదీశ్ రెడ్డిని మందలించాల్సింది పోయి కేటీఆర్ ఆయనకు వత్తాసు పలుకుతున్నారని దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ ను అవమానించి,అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## ఇంటర్ జువాలజీ ప్రశ్నాపత్రంలో మరో తప్పిదం..

హైదరాబాద్, మార్చి 16: తెలంగాణ రాష్ట్రంలో మార్చి 15న (శనివారం) జరిగిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జువాలజీ ఇంగ్లిష్ మీడియం పరీక్ష ప్రశ్నాపత్రంలో తప్పులు దొర్లాలి. ఈ పరీక్షలో 20వ ప్రశ్న తికమకగా ఇవ్వడంతో స్పష్టత కరువైంది. దీంతో విద్యార్థులు ఆందోళన చెందారు. ఈ పరీక్షలో పురుష ప్రత్యుత్పత్తి వ్యవస్థ లేదా స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థలో ఏదైనా ఒకటి రాయాలని అడగాలి. దీనికి బదులు పటం సహాయంతో మానవ ప్రత్యుత్పత్తి వ్యవస్థను వివరించండి అని ప్రశ్న ఇచ్చారు. దీంతో అసలు పురుష, స్త్రీ ప్రత్యుత్పత్తి వ్యవస్థల్లో దేని గురించి రాయాలో తెలియక విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. విద్యార్థులు పరీక్ష విధుల్లో ఉన్న ఇన్విజిలేటర్లను దీని గురించి అడిగితే తమకు ఇంటర్ బోర్డు నుంచి ఎలాంటి సమాచారం అందలేదనీ, తప్పును సరిదిద్దుకోవాలని అధికారులు తమకు ఎలాంటి సూచనలు చేయలేదనీ ఇన్విజిలేటర్లు సమాధానమిచ్చినట్లు విద్యార్థులు తెలిపారు. దీంతో పరీక్ష పూర్తయ్యేంత వరకూ ఎలాంటి సూచనలు చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. పరీక్ష పూర్తయ్యాక అది 8 మార్కుల ప్రశ్న అని తాము నష్టపోతామని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎటెంప్ట్ చేసిన వారికి పూర్తి మార్కులు ఇవ్వాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇంటర్ బోర్డును కోరుతున్నారు. కాగా ఇంటర్ పరీక్షలు ప్రారంభమైనప్పటి నుంచి ప్రశ్నాపత్రాల్లో ఇదే మాదిరి వరుస తప్పులు దొర్లుతున్న సంగతి తెలిసిందే.ఇదిలా ఉంటే శనివారం జరిగిన ఇంటర్మీడియెట్ సెకండియర్ పరీక్షలో భారీగా మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. శనివారం మ్యాథ్స్ బీ, జువాలజీ, హిస్టరీ సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలు జరగ్గా.. ఏకంగా19 మంది విద్యార్థులపై మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనాయి. నిజామాబాద్ జిల్లాలో తొమ్మిది మంది, సంగారెడ్డిలో నలుగురు, మేడ్చల్ లో ఇద్దరు, సిద్దిపేటలో ఇద్దరు, పెద్దపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో ఒక్కొక్కరిపై కేసులు పెట్టారు.

## నిరుద్యోగులకు భలే ఛాన్స్.. రూ.6 లక్షల వరకు సర్కార్ సాయం!

హైదరాబాద్, మార్చి 16: తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ఆర్థిక సాయం అందించేందుకు దరఖాస్తు ప్రక్రియ మార్చి 17 నుంచి ప్రారంభం కానుంది. ఈ పథకం కింద స్వయం ఉపాధి రుణాలు రూ.6 కోట్ల వరకు మంజూరు చేస్తారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువత ఎవరైనా ఏప్రిల్ 5, 2025వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ పథకం కింద ఒక్కొక్కరు రూ.3 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు లబ్ధి పొందవచ్చు. ఈ ఏడాదికి రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల ఖర్చుతో ప్రభుత్వం రాయితీ రుణాలను ఈ పథకం కింద మంజూరు చేయనుంది. ఈ పథకానికి సంబంధించిన అర్హతలు, ఎంపిక విధానం తదితర వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. ఈ మేరకు బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్యబట్టు ఓ ప్రకటనలో తెలిపారు. ఇక రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఐటీడీఏ అధికారుల్ని సంప్రదించాలని గిరిజన సహకార ఆర్థిక సంస్థ జీఎం శంకర్‌రావు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు కేటగిరీ 1, 2, 3వారీగా రుణాలు ఖరారు చేస్తారు. కేటగిరీ 1 కింద రూ.లక్ష వరకు రుణాలు అందిస్తారు. ఇందులో 80 శాతం రాయితీ ఉంటే, మిగతా 20 శాతం లబ్ధిదారు భరించడమో లేదా బ్యాంకు అనుసంధానం యూనిట్లు చెల్లించడమో జరుగుతుంది.

# విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





నమస్తే హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలో 1కోటి 43 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్ నకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఆసుపత్రి పరిసర ప్రాంతాలను అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.ఆసుపత్రి ఆవరణలో గుంతలు చేసి మట్టి తరలించడాన్ని గమనించి ఆసుపత్రి వైద్యులను అడిగి ఆగ్రహం వ్యక్తం చేశారు మట్టి తరలించిన కాంట్రాక్టర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ఆధునిక వసతులతో మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఆరోగ్య బీమా కవరేజీని ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామన్నారు. ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు చేరవేయటమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి పథకం ప్రజలకు ఉపయోగపడలేదన్నారు.వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వీడి అంకితభావంతో పనిచేసి ప్రజలకు సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించి,పూర్తి స్థాయి వైద్యులతో మెరుగైన వైద్య సేవలు అందించేందకు కృషి చేస్తానన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు రూ. 200 కోట్లను ప్రభుత్వం కేటాయించడం సంతోషకరమని సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీకి దళితులు అంటే చిన్న చూపే

## యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్



నమస్తే హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తానని చెప్పిన కేసీఆర్,దళితుడిని ముఖ్యమంత్రి చేయకుండా వారినే మొదటగా మోసం చేశారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు.ఆనాటి స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్యను డిప్యూటీ సీఎంగా చేసి,కొద్ది రోజులలోనే ఆయన మీద ఏదో ఆరోపణలు వచ్చాయని తొలగించారు.ఇంతవరకు ఆ ఆరోపణల గురించి దళితులకు సమాధానమే చెప్పలేదు.ప్రభుత్వానికి నాయకుడు ముఖ్యమంత్రి అయితే,సభకు అధిపతి స్పీకర్ అవుతారు. అటువంటి స్పీకర్ ని ఏక వచనంతో సంబోధించిన మాజీమంత్రి జగదీష్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేస్తే బిఆర్ఎస్ గగ్గోలు పెడుతుంది,ఆందోళనలు నిరసనలు చేస్తుంది.ఇది విడ్డూరంగా ఉందన్నారు. స్పీకర్ పట్ల అమర్యాదగా,అగౌరవంగా మాట్లాడిన జగదీశ్ రెడ్డిని మందలించాల్సింది పోయి కేటీఆర్ ఆయనకు వత్తాసు పలుకుతున్నారు.దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ ని అవమానించి,తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేయడం విడ్డూరంగా ఉందన్నారు.జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ కేటీఆర్ అమరణ నిరాహార దీక్షకు పూనుకుంటా అనడం హాస్యాస్పదంగా ఉంది. దళితులను,గిరిజనులను,మహిళలను,బీసీలను చిన్నచూపు చూడడం అవమానించడం బిఆర్ఎస్ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.ప్రజలు తిరస్కరించి ఫామ్ హౌస్?లో కూర్చోబెట్టినా కేటీఆర్, కేసిఆర్ కు ఇంకా అహంకారం తగ్గలేదు.సభలో ఏవిధంగా ఉండాలి,సభా వేదికపై ఏ విధంగా ప్రవర్తించాలో తెలిసి కూడా ఇలా చేస్తున్నారంటే ఇదంతా ఉద్దేశ్యపూర్వకంగానే చేస్తున్నారు.ఇదే బిఆర్ఎస్ గతంలో శాసనమండలి చైర్మన్ మీద కాగితాలు పడేసారని ఇద్దరు సభ్యులను తొలగించారు,బర్తరఫ్ చేశారు.ఇవన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.ఇటువంటి నిరసనలు చేయడం మంచిది కాదన్నారు.

# అజాతశత్రువుగా బతికిన గొప్ప రాజకీయ నాయకుడు వాజుపేయ్

## వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్

## అటల్ జీ యాది లో ఆత్మీయ సమ్మేళనం





నమస్తే హైదరాబాద్ : :భారతరత్న,భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం వరంగల్ హంటర్ రోడ్డులోని ఢీ కన్వెన్షన్ వరంగల్ లో నిర్వహించిన అటల్ జీ యాదిలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మాజీ పార్లమెంటు సభ్యులు,ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ సభాధ్యక్షతన ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ సి.హెచ్ విద్యాసాగర్ రావు పాల్గొన్నారు.వారికి బీజేపీ వరంగల్,హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గంట రవికుమార్,కొలను నతీష్ రెడ్డిలు స్వాగతం పలికారు.అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ గా వాజపేయ్ ప్రస్థానం ప్రారంభమైందని, శ్యాంప్రసాద్ ముఖర్జీతో ఉన్న అనుబంధం ప్రకర దేశభక్తునిగా మార్చిందని,దీన్ దయాల్ ఉపాధ్యాయ బోధనలు విని,భరతమాత రోదనలు చూసి,భారతీయుల ఆవేదన చూసి ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉండాలని నిర్ణయించుకున్నాడని తెలిపారు.భారత రాజకీయాలలో భావజాలాలకు అతీతంగా అందరి గౌరవాన్ని పొందిన ఏకైక రాజకీయ నాయకుడు వాజ్ పేయి అని,బతికినన్ని రోజులు అజాతశత్రువుగా బతికిన గొప్ప రాజకీయ నాయకుడని అన్నారు.ఒక్క ఓటుతో ప్రభుత్వం పడిపోతుందని తెలిసిన ఢిల్లీ పీఠాన్ని వదులుకున్నాడు కానీ విలువలు వదులుకోని మహోన్నత వ్యక్తి వాజేపెయ్ అని గుర్తు చేశారు. స్వర్ణభుజీ రహదారుల నిర్మాణంతో నవభారత నిర్మాణానికి పునాదులు వేసాడని,పనికి ఆహారపథకం తెచ్చి కొన్ని కోట్ల మంది ప్రజల ఆకలి తీర్చిందని,ప్రధాని సడక్ యోజనతో మారుముల పల్లెలకు కూడా బీటీ రోడ్లు వేసిందని,పొక్రాన్ లో అనుపరీక్ష చేసి శత్రు దేశాల వెన్నులో వణుకు పుట్టించిందని,ఎన్ని దేశాలు ఒత్తిడి చేసిన,ఆర్థిక పరమైన ఆంక్షలు విధించించిన వెనక్కి తగ్గని మొండి ధైర్యం వాజేపెయ్ సొంతమని,వాజపేయ్ కవితా పటిమ ఈ దేశంలో ఏ రాజకీయ నాయకునికి రాలేదని కొనియాడారు.ఆయన యొక్క బావోద్వేగ ఉపన్యాసాలకు మంత్రాముగ్దులవని ప్రపంచ వేదిక లేదని,భారత మాత కన్న అసలు సిసలైన నిజమైన భారతరత్న వాజపేయ్ అని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు,మాజీ మేయర్ టి. రాజేశ్వర రావు,మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్,మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు నాగపురి రాజమౌళి గౌడ్,మంద ఐలయ్య, కన్నబోయిన రాజయ్య యాదవ్,దేవేందర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు నిశిధర్ రెడ్డి,బలరాం,సోడా రమేష్, ప్రోగ్రాం కన్వీనర్లు,అటల్ జీ తో అనుబంధం ఉన్నవారు,వారి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# దూడల మల్లికార్జున స్వామి ఆలయ శిలా మూర్తుల గజస్తంభ మహా ప్రతిష్ట

## శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు





నమస్తే హైదరాబాద్ : :దూడల మల్లికార్జున స్వామి ఆలయ శిలా మూర్తుల గజస్తంభ మహా ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఆదివారం పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామం శ్రీ దూడల మల్లికార్జున స్వామి వారి ఆలయ శిలా మూర్తుల ధ్వజస్తంభ మహా ప్రతిష్ట శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత ఆలయ ప్రధానార్చకులు ఎమ్మెల్యే నాగరాజు కు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే నాగరాజు కు ఆశీర్వచనలు అందించారు. అదేవిధంగా ఆలయ చైర్మన్,గ్రామ పెద్దలు, నాయకులు ఎమ్మెల్యే నాగరాజు కు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# 40 వేల రూపాయలతో విద్యార్థులకు సౌండ్ సిస్టం బహుకరణ

## ఔదార్యాన్ని చాటిన ఉపాధ్యాయులు




నమస్తే హైదరాబాద్ : :ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా 40 వేల రూపాయల విలువ కలిగిన సౌండ్ సిస్టం ను ప్రభుత్వ ఉపాధ్యాయులు అందజేశారు.రాయపర్తి మండలంలోని పెరికేడు ప్రభుత్వ పాఠశాలలో సరైన సౌండ్ సిస్టం లేక గత కొన్నాళ్లుగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ సమయాల్లో సౌండ్ సిస్టం కిరాయిలకు తెచ్చి వాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.గత కొన్నాళ్లుగా విద్యార్థుల ఇబ్బందులు గమనించిన ఇక్కడి ఉపాధ్యాయులు తమ జీతాల నుండి తలో కొంత డబ్బులను పోగుచేశారు.40 వేల రూపాయలు వెచ్చించి ఒక ఆంప్లిఫైర్,రెండు సౌండ్ బాక్సులు,రెండు వైర్లెస్ మైకులను కొనుగోలు చేసి విద్యార్థులకు బహుకరించారు.తమ ఇబ్బందులను గమనించి సౌండ్ సిస్టం బహుమతిగా ఇవ్వడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీ.ప్రమోద్ కుమార్, ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వర్లు,డీ రమేష్,ఎన్ నరేందర్,పీ సమ్మయ్య,ఎం జగన్ మోహన్,బీ మధన కాళేశ్వర్ రావు,సీహెచ్ సందీప్,తదితరులు పాల్గొన్నారు.



## కటారి నరసిహా మృతి సిపిఎం కు తీరని నష్టం కొలిశెట్టి యాద గిరిరావు.

నమస్తే హైదరాబాద్ : తిరుమ లగిరి:సూర్యాపేట జిల్లా తిరుమ లగిరి మండల కేంద్రంలోని సుంద రయ్య కాలనీ సిపియం పార్టీ శాఖ కార్యదర్శికటారినరసిహాశుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం సిపిఎం పార్టీకి తీరని లో టని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ స భ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పే ర్కొన్నారు.కటారినరసింహ మృత దేహంపై ఎర్రజెండా కప్పి పూలమా లలువేసి ఘనంగా జోహార్లు అర్పిం చారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢసంతాపం సాను భూ తిని వ్యక్తం చేశారు.కటారి నరసిం హ యువజన సంఘంలో డివిజన్ కమిటీసభ్యుడిగా ఉండి యువకు లు ఎదుర్కొంటున్న సమస్యలపట్ల ముందుండిపోరాడినారనితిరుమలగిరి సుందరయ్య కాలనీ ఇండ్ల పోరాటంలోనూ ఇండ్లకు పట్టాలు సాధించడానికి సాగిన పోరాటం లో అగ్ర బాగాన ఉండి ప్రజల్ని కది లించారని యాదగిరి రావు అన్నా రు. నరసింహ శాఖ కార్యదర్శిగా సిపియంపార్టీ ప్రతిష్టకోసంఎనలేని కృషి చేసినారని వారి మృతి సిపి ఎం పార్టీకి సుందరయ్య కాలనీ వా సులకు తీవ్ర నష్టమని యాదగిరి రావు తెలిపారు.నరసింహాకు జో హార్లు అర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు స త్యం,మండల కార్యదర్శి గుమ్మడ వెల్లి ఉ ప్పలయ్య,మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, లక్ష్మి, యాకయ్య,సోమన్న,గణేష్, శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ బిజెపి వైపు..

### రచ్చ శ్రీనివాస్భాజపా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు




నమస్తే హైదరాబాద్ : భారతీయ జనతా పార్టీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను గెలుచుకోవడంతో సంతోషం వ్యక్తపరుస్తూ గెలుపొందిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు శు భాకాంక్షలు ఓటు వేసిన మేధావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. 15 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పరిస్థితి ప్రజలకు పూర్తిగా అర్థమైందని, ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ ను వద్దనుకుంటున్నారని, ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత పూర్తిగా తేటతెల్లమైందని అన్నారు. ప్రజలు ఇటు కాంగ్రెస్ ను అటు బిఆర్ఎస్ ను వద్దనుకొని భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయమని,రానున్న రోజుల్లో జరిగే ప్రతి ఎలక్షన్లలో, అవి స్థానిక సంస్థలైన కావచ్చు, పంచాయతీ, మున్సిపల్ జి హెచ్ ఎమ్ సి, ఇతర ఏ ఎలక్షన్ అయినా కూడా రాష్ట్ర ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే 8 మంది ఎంపీలతో, ఇప్పుడు గెలిచిన 8 మంది ఎమ్మెల్యేలతో రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ చాలా పటిష్టంగా తయారవుతుందని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తన సత్తా చూపుతోందని అన్నారు. ఈ విజయం పూర్తిగా కార్యకర్తల సమిష్టి విజయమని, గెలుపు కోసం శ్రమించిన ప్రతి కార్యకర్త ఇలాగే పూర్తి విశ్వాసంతో పనిచేయాలని, ప్రపంచంలోనే కోట్లాదిమంది సభ్యత్వం కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అంటూ ఇప్పటికే భారతీయ జనతా పార్టీ 30 నుంచి 40 శాతం ఓటింగ్ శాతాన్ని పెంచుకుందని, ఇకపై ఎవరు ఊహించిన విధంగా ఓటింగ్ శాతం పెరిగే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు. ఒకవైపు టిఆర్ఎస్ పార్టీ వాళ్లు బిజెపి కాంగ్రెస్ ములాఖత్ అయిందని, మరొకవైపు కాంగ్రెస్ పార్టీ వాళ్లు బిజెపి బిఆర్ఎస్ మూలాఖత్ అయిందని చెప్పుకొని అటు బిఆర్ఎస్ ఇటు కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి భారతీయ జనతా పార్టీ విజయానికి పరోక్షంగా సహాయపడ్డాయని అన్నారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని, కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు అంటే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, అటు బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో, ఇటు 15 నెలల కాంగ్రెస్ పరిపాలనలో నాయకులు ఒకరినొకరు తిట్టుకోవడం తప్పితే ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని, జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ మోడీ సారథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రగతి సాధ్యపడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మి ప్రధాని మోడీ సారథ్యం పై నమ్మకంతో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తున్నారని, ఈ ఎమ్మెల్సీ విజయమే అందుకు నిదర్శనమని అన్నారు. ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా భారతదేశాన్ని నిలబెట్టడానికి మోడీ పడుతున్న శ్రమకు ఫలితంగానే దేశ ప్రజలు ఆయనను మూడవసారి ప్రధానిగా ఎన్నుకున్నారని, అందుకే తెలంగాణ ప్రజలు కూడా భారతీయ జనతా పార్టీ వైపు మొగ్గుచూపి తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయం ఒకవైపు సామాన్య ప్రజానీకం, మరొకవైపు మేధావి వర్గం కూడా భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని, ఆకర్షితులయ్యారు అనడానికి ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయ దుందుభి మోగించిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలే నిదర్శనమని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించడానికి శ్రమించిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు, భారతీయ జనతా పార్టీ పై విశ్వాసంతో ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## కామ్రేడ్ బి.యన్.రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



నమస్తే హైదరాబాద్ : సామాజిక న్యాయ సాధ కులు మాజీ ఎంపీ తెలంగాణ సా యుధ రైతాంగ పోరాట యోధులు కామ్రేడ్ బి.యన్.రెడ్డి ఆశయసాధ న కోసం ప్రతిఒక్కరు కృషిచేయాల ని తుంగతుర్తి మాజీ ఎంపీపీ తాటి కొండ సీతయ్య,పూలే ఆధ్యాయ వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మ ల్లయ్యపిలుపునిచ్చారు.సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంతోపాటు నాగారం మండ లం ప్రగతినగర్ లో జరిగిన కామ్రే డ్ బి.ఎన్.రెడ్డి జయంతి వేడుకల కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బడుగు బల హీన వర్గాలతో పాటు అణగారిన వర్గాలకు సామాజిక న్యాయం కా వాలని పోరాటంచేసినయోధుడని వారు అన్నారు.శ్రీరాంసాగర్ జలా ల కోసం పరితపించిఆనాడుఎన్నో ఉద్యమాలు చేసి ఈ ప్రాంతానికి గోదావరి జలాలను రప్పించిన ఘ నత మాజీ ఎంపీ బి.ఎన్.రెడ్డి కే ద క్కిందని వారు అన్నారు.నాడు ని జాం మీరంకుశ పాలకులకు వ్యతి రేకంగా పోరాటంచేసిఈప్రాంతాన్ని విముక్తి చేశారని ఇంకా ఎన్నో భూ పోరాటాలు చేసిన ఘనత కామ్రేడ్ బియన్ రెడ్డి కి దక్కిందని వారు అ న్నారు.ఆయన ఆశయ సాదన కో సం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమాని కి ముందుగాకామ్రేడ్ బిఎన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనం గా నివాళు లర్పించారు.ఈ కార్యక్ర మంలోఎమ్మార్పీఎస్ ఉమ్మడిజిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, కందుకూరిశ్రీను,సిపిఎంనాయకులు కడెం లింగయ్య,యాదవ సం ఘం నాయకులు బేతు లింగయ్య, సిపిఐ మండల కార్యదర్శి ఎండి ఫ యాజ్,సిపిఐ నాయకులుతిప్పరా ల సోమయ్య, ఉపేందర్,నిహారి,బి క్షం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ను ఎత్తివేయాలి

## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్

## అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం



నమస్తే హైదరాబాద్ : ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకుంట్ల జగదీశ్ రెడ్డి పై విధించిన సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసిస్తూ భువనగిరి పట్టణ కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తాలో రాస్తారోకో, నిరసన ర్యాలీ మరియు బస్టాండ్ వద్ద సిఎం రేవంత్ రెడ్డి గారి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి హాజరై ధర్నా మరియు నిరసన ర్యాలీ ,దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలు పాల్గొని నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తెలంగాణ ప్రజల పక్షాన ప్రజా గొంతుకై తనదైన శైలిలో రైతుల కోసం తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి గలం విప్పుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కక్షగట్టి ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని, స్పీకర్ గారి పట్ల సీనియర్ శాసనసభ్యుడైన జగదీశ్ రెడ్డి గారు అమర్యాదగా ప్రవర్తించలేదు.

సస్పెన్షన్పై ఫ్లోర్ లీడర్ల అభిప్రాయం కానీ, బీఆర్ఎస్ పార్టీ తరఫున వివరణ కానీ, సస్పెన్షన్కు గురైన సభ్యుడు జగదీశ్ రెడ్డి గారి వివరణ కానీ తీసుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుంది.

సస్పెన్షన్పై నిర్ణయాన్ని పునఃపరిశీలించి, ఎత్తివేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ రైతు సమన్వయ అధ్యక్షులు కొలుపుల అమరేందర్,పి ఎ సి ఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఏనబోయిన ఆంజనేయులు, పట్టణ,మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి,మాజీ జడ్పీటిసి సుబ్బురు బీరు మల్లయ్య, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు ఏవి కిరణ్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్ రెడ్డి ,నిల ఓం ప్రకాష్,అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాన్,చిందాం మల్లికార్జున్,ఇటబోయినా గోపాల్,తుమ్మల పాండు, సిరిపంగా సుభాష్, అందే శంకర్, బాబులు, అంజాద్,కటిక జంగయ్య, నక్కల చిరంజీవి యాదవ్,వీరేశ యాదవ్,సురేష్ యాదవ్,తడురి భిక్షపతి,రత్నపురం పద్మ,సింగిరెడ్డి నర్సిరెడ్డి, వెల్దుర్తి రఘునందన్,బర్రె రమేష్, ఏనబోయిన జహంగీర్, పెంట నితీష్ ,బురుగు లక్ష్మ రెడ్డి,సాబర్కర్ వెంకటేశ్,,సిల్వర్ మధు, పల్లపాటి రవికుమార్, కుశంగల జంగయ్య,శ్రీశైలం,శగంటి నరసింహ,రహీమ్,నిలగొండ శివ,వోత్కుపల్లి అజయ్,హెరేకర్ నాగరాజు,ఇస్మాయిల్,దర్గాయి గణేష్,అమీర్, హరికిషన్,

%దీ=ా% పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వాళ్లపూ విజయ్, దండ బోయిన బాలరాజు, దోసపాటి హరీష్, ఇర్ఫాన్,మోతే మనోహర్,నాగారం నరేష్, వెంకటేష్ ,ఆనంద్, తదితరులు ఉన్నారు

## అత్మకూర్ (ఎ) మండలం ను కరువు మండలం గా ప్రకటించాలి సిపిఎం



నమస్తే హైదరాబాద్ : ఆత్మకూరు (%ఎ%) మండలం పరిధిలో పోసానికుంటలో భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలసి పరిశీలన చేయడమైనది , ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో, దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు,ప్రభుత్వం ముందు చూపు లేకుండా,యాసంగి సీజన్ ప్రారంభం లో రైతులను అవేర్ నెస్ చేసి ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే టట్టు చేయలేకపోవడం, ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బిక్కిరివాగుకు నీళ్లు పంపుతున్నారు గాని దాని పక్కన ఉన్న పుణ్యాధి గాని కాలువను పట్టించుకోవడంలేదని అన్నారు అదే పుణ్యాధి గాని కాలువ లో నీళ్లు పారి ఉంటే రైతులు కొంచెం సంతోషించే వారిని మరియు అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలుచేయకపోవడం ,నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు, ఆత్మకూర్(%ఎ%) మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉంది అని అన్నారు అధికారులు యుద్ధప్రాతిపదికన ఆత్మకూర్ (%ఎ%) మండల వ్యాప్తంగా అన్ని గ్రా మాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి , నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 ల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్య క్రమం లో రైతు సంఘం మండల అధ్యక్షుడు తమ్మల సత్యనారాయణ రెడ్డి, బడికె ఐలయ్య, నెమ్మాని నరసయ్య, సామ వెంకటరెడ్డి, వేపూరి బుగ్గ రాములు, ఏ జయమ్మ, ఎం పద్మ, తదితరులు పాల్గొన్నారు

## వన్నాల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు





నమస్తే హైదరాబాద్ : :మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు కుటుంబాన్ని మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు పరామర్శించారు.మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి జీ శత జయంతి ఉత్సవాలలో భాగంగా వరంగల్ నగరానికి విచ్చేసిన మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు సమావేశం అనంతరం మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు సతీమణి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ తల్లి,వన్నాల విజయలక్ష్మి ఇటీవల పరమపదించిన సందర్భంగా ఆదివారం హన్మకొండ అడ్వకేట్స్ కాలనీలోని వారి స్వగృహంలో విజయలక్ష్మి చిత్రపటానికి మాజీ మహారాష్ట్ర గవర్నర్,విద్యాసాగర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్ రావు,మాజీ ఎంపీ సీతారాం నాయక్,హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలన్ సంతోష్ రెడ్డి, కార్పొరేటర్ రావుల కిషన్,మాజీ జడ్పీ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,నాగపూరి రాజమౌళి,రాజయ్య, గుగులోత్ స్వరూప,తదితర సీనియర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నృసింహా స్వామిని దర్శించుకున్న బీజేపీ ఫైర్ బ్రాండ్ కీర్తిరెడ్డి

నమస్తే హైదరాబాద్ : :శ్రీ కొడవటంచ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని తెలంగాణ ఫైర్ బ్రాండ్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి దర్శించుకున్నారు.ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలంలోని కొడవటంచ మరో యాదాద్రిగా పిలువబడే శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు శేష వస్త్రాలు,తీర్థప్రసాదాలు అందించి అశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిదర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ గొల్లెన సాంబయ్య,దళిత మోర్చా నాయకులు బొట్ల సుమన్,మాజీ వార్డు సభ్యులు గుండెకారి గణేష్, బురా పద్మ,బీజేవైఎం సంపత్, శాయంపేట మండల సోషల్ మీడియా ఇంచార్జీ ఎర్ర రాకేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

### కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

నమస్తే హైదరాబాద్ : :బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హెచ్చరించారు.టీపీసీసీ ఆదేశాల మేరకు ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను చేసిన నేపథ్యంలో అందుకు నిరసనగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ల అధ్యక్షతన వరంగల్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులకు హెచ్చరిక చేస్తున్నాం రాబోయే రోజుల్లో ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు మా ముఖ్యమంత్రి పైన గానీ,మంత్రులపై గానీ,ఎమ్మెల్యేలపై గానీ కాంగ్రెస్ పార్టీ నాయకులపై గానీ చేసినా చూస్తూ ఊరుకోమని తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,బస్వరాజు శిరీష శ్రీమాన్,మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్, జన్ను అరుణ్,జన్ను రవి,దామెర సర్వేశ్వర్, ఆడువాల గిరిధర్,బిళ్ళ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరంటల రాజు,చాగంటి శ్రీనివాస్,కరాటే ప్రభాకర్,బోలుగొడ్డు శ్రీనివాస్, చంద్రమౌళి,కోదాటి అనిల్,దామోదర్,బొక్క భాస్కర్,ఎండీ మస్తాన్,జన్ను శ్యామ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుసుమ వరుణ్,యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షులు సలీమ్,నాయకులు బండారి సదానందం,జంజిరాల వేణు,ఉమేందర్, కత్తెరశాల గణేష్,బండ్ల సురేందర్,ఇమ్రాన్,రమేష్, రాముల బాబు,అరెల్లి రవి,బాలు,వేణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శ





నమస్తే హైదరాబాద్ : :అనారోగ్యం కారణంగా మృతి చెందిన మృతుడి కుటుంబాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు.హసన్ పర్తి మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు క్యాతం రాజు కుమార్ తండ్రి క్యాతం మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మృతుడి నివాసానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు జట్టి యుగేందర్,రుద్రారపు అనిల్,రెమిడి నితిన్, ముల్కలపెల్లి రవికుమార్,జట్టి సుప్రవీన్,మంద రాజు,ఎగోళం రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నమస్తే హైదరాబాద్ : :ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామిని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దర్శించుకున్నారు. ఆదివారం ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిధిగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే నాగరాజుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు,కిసాన్ కాంగ్రెస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ అరెల్లి లింగస్వామి డైరెక్టర్లు,నాయకులు వీసం సురేందర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





# సినిమా



## మళ్లీ సెలైన్ బాటిల్‌తో కనిపించిన సమంత.

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఇప్పుడు వెబ్ సిరీస్ లపైనే ఎక్కువగా దృష్టి సారించింది. ఇప్పటికే ఫ్యామిలీ మ్యాన్ 2 తో దేశ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆమె గతేడాది 'సిటాడెల్ %-% హనీ బన్నీ' వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పుడు రాజ్ అండ్ డీకే దర్శకత్వంలోనే 'రక్త్ బ్రహ్మాండ్' అనే మరో వెబ్ సిరీస్ లో నటిస్తోంది సామ్. దీంతో పాటు తన సొంత బ్యానర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాలో కూడా నటిస్తోంది. కాగా నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన సామ్ ట్రలాలా పేరుతో కొత్త ప్రొడక్షన్ హౌజ్‌ను ప్రారంభించింది. ఈ బ్యానర్‌పై తెరకెక్కించిన తొలి చిత్రం 'శుభం' షూటింగ్ పూర్తి చేసుకుంది. త్వరలోనే ఈ సినిమా విడుదల కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ సమంత కొన్ని ఫొటోలను షేర్ చేసింది. ఇందులో తన టీమ్ తో కలిసి సరదాగా గడిపిన క్షణాలను పంచుకుంది. ఇంత వరకు బాగానే ఉంది కానీ అందులోనే సమంత హాస్పిటల్ బెడ్‌పై సెలైన్ ఎక్కించుకుంటున్న ఫొటో కూడా ఉంది.సామ్ షేర్ చేసిన ఈ ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు కంగారు పడుతున్నారు. సమంతకు ఏమైంది అంటూ కామెంట్స్ పెడుతున్నారు. అయితే దీనిపై సమంత కూడా క్లారిటీ ఇవ్వలేదు. కాగా గతంలో మయోసైటిస్ తో తీవ్రంగా ఇబ్బంది పడింది సమంత. ఇందుకోసం విదేశాల్లోనూ ట్రీట్ మెంట్ తీసుకుంది. ఇప్పటికీ సామ్ మందులు తీసుకుంటుందని సమాచారం.కాగా ఈ మధ్యన బాలీవుడ్ డైరెక్టర్ రాజ్ తో సమంత డేటింగ్ చేస్తోందనే వార్తలు బాగా వినిపిస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే ఎక్కడికెళ్లినా ఇద్దరూ జంటగానే కనిపిస్తున్నారు. అయితే ఈ విషయంపై ఎక్కడా కూడా సమంత కానీ, రాజ్ కానీ స్పందించిన దాఖలాలు లేవు.



## కొబ్బరి పువ్వుతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..?



కొబ్బరి పువ్వు.. ఈ పువ్వు శరీర బరువును తగ్గించడంలో సహాయపడుతుంది. కొబ్బరి నీటితో పోల్చితే కొబ్బరి పువ్వులో ఎక్కువ పోషకాలు ఉన్నాయి. ఆలయంలో కొబ్బరికాయ పగలగొట్టినప్పుడు దానిలో పువ్వు ఉంటే భక్తులు సంతోషపడతారు. కొబ్బరికాయ పగలగొట్టినప్పుడు పువ్వు ఉంటే కోరిక నెరవేరుతుందని సంతోషిస్తారు.కొంతమంది కొబ్బరి పువ్వును రుచి చూస్తూ ఉంటారు. కొబ్బరి పువ్వు రోడ్డుపై అమ్ముతుంటే కొందరు దానిని చూస్తూ ఇది దేనికి అని అడుగుతారు. కొబ్బరి, కొబ్బరి నీరు విస్తృతంగా వాడతారు. కానీ కొబ్బరి పువ్వు గురించి చాలా మందికి తెలియదు. ఈ పువ్వు థైరాయిడ్ సమస్యలు, కాలం తిరుగుడు ఇన్ఫెక్షన్లకు రక్షణగా పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. థైరాయిడ్ సమస్యలతో బాధపడేవారు కొబ్బరి పువ్వు తినడం వల్ల లాభపడతారట.కొబ్బరి పువ్వు క్యాన్సర్ కణాలను ప్రేరేపించే ఫ్రీ రాడికల్స్‌ను తొలగిస్తుంది. ఇది ఇన్సులిన్ స్రావాన్ని కూడా ప్రేరేపిస్తుంది. తద్వారా రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది. జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారికి ఇది అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. దీనిలోని ఖనిజాలు, విటమిన్లు ప్రేగులను రక్షించి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.కొబ్బరి పువ్వు మంచి రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది. అది కొబ్బరి నీటి కంటే ఎక్కువ పోషకాలు కలిగి ఉంటుంది. కొబ్బరి పువ్వు తినడం వల్ల రోగనిరోధక శక్తి రెట్టింపు అవుతుంది.కొబ్బరి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వృద్ధాప్యాన్ని నిరోధిస్తాయి. చర్మానికి ముడతలు రాకుండా యవ్వనంగా ఉంచుతుంది. మూత్రపిండాలకు కూడా రక్షణగా నిలుస్తుంది. దీనివల్ల మూత్రపిండాల ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. శారీరకంగా అలసినవారు ఈ పువ్వు తింటే శక్తి పెరుగుతుంది.కొబ్బరి పువ్వు గుండె ధమనులలో పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తుంది. ఇది గుండె సంబంధిత సమస్యలను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతంగా ఉంచడంలో కొబ్బరి పువ్వు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.ఋతుస్రావం సమస్యలతో బాధపడే స్త్రీలకు కొబ్బరి పువ్వు తినడం వల్ల రక్తస్రావాన్ని సరిచేయడంలో సహాయపడుతుంది. శరీర వేడిని తగ్గించే సామర్థ్యం కూడా ఇందులో ఉంది.

## ఈ విదేశీ కంపెనీ కార్లపై బంపర్ సేల్.. రూ.2.5 లక్షల వరకు డిస్కౌంట్!



ఆరు సంవత్సరాల క్రితం భారతదేశంలోకి అడుగుపెట్టిన ఫ్రెంచ్ కార్ల కంపెనీ సిట్రోయెన్ తన కార్లపై భారీ డిస్కౌంట్లను అందిస్తోంది. 2019లో %లూూ% గ్రూప్ %జఖ% బిర్లా గ్రూప్‌తో జాయింట్ వెంచర్‌లో భారతదేశంలో సిట్రోయెన్ బ్రాండ్‌ను ప్రారంభించింది. సిట్రోయెన్ ఇండియా %జ%5 ఎయిర్‌క్రాస్ %ూఖ౦, జ3, జు-జ%3 లను తయారు చేస్తోంది. ఈ కంపెనీ తన కార్లను అమ్మడానికి బంపర్ ఆఫర్లను అందిస్తోంది. సిట్రోయెన్ కార్లపై రెండు లక్షల వరకు తగ్గింపులు అందుబాటులో ఉన్నాయి.మీరు మార్చిలో కారు కొనాలని ప్లాన్ చేస్తుంటే, మీకు ఒక మంచి అవకాశం వచ్చింది. ఫ్రెంచ్ కంపెనీ సిట్రోయెన్ తన కార్లపై రూ. 2.5 లక్షల వరకు డిస్కౌంట్లను అందిస్తోంది. ఈ ఆఫర్ మార్చి 31 వరకు మాత్రమే చెల్లుతుంది. కంపెనీ తన పాత కార్ల స్టాక్‌ను క్లియర్ చేస్తోంది.

సిట్రోయెన్ ఇండియా తన కార్లపై రూ.1.75 లక్షల వరకు ప్రయోజనాలను అందిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఆఫర్ మార్చి 31, 2025 వరకు మాత్రమే చెల్లుతుంది. సిట్రోయెన్ ప్రయోజనాల గురించి వివరాల కోసం కస్టమర్లు డీలర్‌షిప్‌ను సంప్రదించాలని కంపెనీ తెలిపింది.

సిట్రోయెన్ %ఎ%3: ఇది ఆ కంపెనీ భారత మార్కెట్లోకి విడుదల చేసిన మొదటి కారు. ఇది హ్యాచ్‌బ్యాక్ కారు, మూడు వేరియంట్లలో లభిస్తుంది. లైవ్, ఫీల్, షైన్. %జ%3 ధర రూ.6.16 లక్షల నుండి రూ.10.15 లక్షల మధ్య ఉంటుంది. రెండు ధరలు ఎక్స్-షోరూమ్. ఇది టర్బోచార్జ్డ్ పెట్రోల్ ఇంజిన్‌తో కూడిన సహజంగా ఆశించిన పెట్రోల్ ఇంజిన్. బేస్ ఇంజిన్ 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్మిషన్ పొందుతుంది. టర్బో ఇంజిన్ 6-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ లేదా 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ యూనిట్‌ను పొందుతుంది. ప్రస్తుతం, %జ%3 కారు రూ. లక్ష విలువైన ప్రయోజనాలతో అందుబాటులో ఉంది.సిట్రోయెన్ %వజ%3: సిట్రోయెన్ %వజ%3 23 మోడళ్లపై 80 వేల వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. ఈ బ్రాండ్ నుంచి మార్కెట్లో అమ్ముడవుతున్న ఏకైక ఎలక్ట్రిక్ కారు ఇదే. దీని ధర రూ. 12.76 లక్షల నుండి ప్రారంభమై రూ. 13.41 లక్షల వరకు ఉంటుంది. రెండు ధరలు ఎక్స్-షోరూమ్ ధరలు. సిట్రోయెన్ %వజ%3 రెండు వేరియంట్లలో లభిస్తుంది. దీనికి 29.2 %ఎౌష్ట్ర% బ్యాటరీ ప్యాక్ ఉంది. ముందు ఇరుసుపై అమర్చిన ఎలక్ట్రిక్ మోటారుకు శక్తినిచ్చేది ఏది. ఇది గరిష్టంగా 56 బిహెచ్‌పిల శక్తిని, 143 ఎన్‌ఎమ్‌ల టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సిట్రోయెన్ ఎయిర్‌క్రాస్: సిట్రోయెన్ ఎయిర్‌క్రాస్ కారుపై రూ.1.75 లక్షల ప్రయోజనం అందించనుంది. ఇది 23 స్టాక్‌లలో లభిస్తుంది. ఎయిర్‌క్రాస్ ధర రూ. 8.49 లక్షల నుండి రూ. 14.55 లక్షల మధ్య ఉంటుంది. రెండు ధరలు ఎక్స్-షోరూమ్ ధరలు. ఈ %ూఖ౦% 1.2-లీటర్ టర్బో పెట్రోల్ ఇంజిన్‌తో మాత్రమే లభిస్తుంది. ఈ కారు 6-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ లేదా 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తుంది.

సిట్రోయెన్ బసాల్ట్: సిట్రోయెన్ బసాల్ట్ భారత మార్కెట్లో అత్యంత చౌకైన కూపే %ూఖ౦%. ఈ కారుపై రూ.1.70 లక్షల వరకు తగ్గింపు ఉంది. ఇది 24 స్టాక్‌లలో మాత్రమే అందుబాటులో ఉంది. దీని ధర దాదాపు 8.25 లక్షల నుండి 14 లక్షలు. రెండు ధరలు ఎక్స్-షోరూమ్ ధరలు

## కేకేఆర్ నుంచి డేంజరస్ బౌలర్ ఔట్.. రూ. 75 లక్షలకు ఎవరిని చేర్చుకుందంటే?




ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు , డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ నష్టాన్ని చవిచూసింది. ఫాస్ట్ బౌలర్ ఉమ్రాన్ మాలిక్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాడు. గాయం కారణంగా అతను మొత్తం సీజన్ ఆడలేడు. అయితే, ఐపీఎల్ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో అతని గాయం వివరాలు ఇవ్వలేదు. కేకేఆర్ ఎడమచేతి వాటం పేసర్ చేతన్ సకారియాను జట్టులోకి తీసుకుంది. ఆయనతో 75 లక్షల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. సకారియా భారతదేశం తరపున ఒక వన్డే, రెండు టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అతను ఐపీఎల్‌లో 19 మ్యాచ్‌లు ఆడి 20 వికెట్లు పడగొట్టాడు.ఐపీఎల్ 2025 మెగా వేలంలో జమ్మూ కాశ్మీర్‌కు చెందిన ఉమ్రాన్‌ను కేకేఆర్ రూ. 75 లక్షల బేస్ ధరకు కొనుగోలు చేసింది. ఈ ఆటగాడు గత సీజన్ వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్‌లో భాగంగా ఉన్నాడు. కానీ, గాయాలు, ఫామ్ లేకపోవడం వల్ల, అతన్ని విడుదల చేశారు. ఐపీఎల్ 2024లో ఉమ్రాన్ ఒకే ఒక్క మ్యాచ్ ఆడాడు.ఉమ్రాన్ 2021 నుంచి హైదరాబాద్‌లో భాగంగా ఉన్నాడు. ఇప్పటివరకు అతను ఐపీఎల్‌లో మొత్తం 26 మ్యాచ్‌లు ఆడాడు. 9.39 ఎకానమీతో 29 వికెట్లు పడగొట్టాడు. తన తొలి సీజన్‌లోనే ఉమ్రాన్ 150 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వార్తల్లో నిలిచాడు. 2022లో, అతను 14 మ్యాచ్‌ల్లో 22 వికెట్లు పడగొట్టి సంచలనం సృష్టించాడు. కానీ, ఆ తరువాత గాయాలు అతని కెరీర్‌ను మసకబారేలా చేశాయి. అతను భారతదేశం తరపున 10 వన్డేలు, ఎనిమిది టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అతని ఖాతాలో మొత్తం 24 వికెట్లు ఉన్నాయి. 2021 నుంచి ఐపీఎల్‌లో మెరిసిన సకారియా.. సకారియా రాజస్థాన్ రాయల్స్‌తో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. అతను 2021లో మొదటిసారి ఆడాడు. ఆ తరువాత, 2022లో, అతను ఢిల్లీ క్యాపిటల్స్‌లో భాగమయ్యాడు. అతను 2023 లో కూడా ఈ జట్టులో ఒక భాగంగా ఉన్నాడు. ఈ మూడు సీజన్లలో, అతను రాజస్థాన్ తరపున అత్యంత విజయవంతమైన ఆటగాడిగా నిరూపించుకున్నాడు. అక్కడ అతను 14 మ్యాచ్‌లు ఆడి అదే సంఖ్యలో వికెట్లు పడగొట్టాడు. అతను మొత్తం 46 టీ20 మ్యాచ్‌లు ఆడి 7.69 ఎకానమీతో 65 వికెట్లు పడగొట్టాడు. అతను దేశీయ క్రికెట్‌లో సౌరాష్ట్ర తరపున ఆడుతున్నాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..